THE ANDHRA PATRIKA, MADRAS.

ఆంధ్రపత్రిక

3180 74

FOUNDER · DESODHARAKA K. NAGESWARA RAO.

Regd. No. M, 1118 సంపుటం 38. సంచిక 175 బుధవారం 26–9–1951 వెల 1 అణా, హాలీ 0–1–2.

1947లో కాశ్మీర్‌పైన దాడికి పాకిస్థాన్ ప్రోత్సాహమే కారణం

"ఇప్పట్లో తిరిగి కాంగ్రెస్‌లో చేరడం అసంభవం"

నెహ్రూ ప్రతిపాదనలను తిరస్కరిస్తూ కె. యం. పి. పార్టీనాయకుడు కృపలానీప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24: జనరల్ ఎన్నికలు రాబోతూవున్న ఈ తరుణంలో చూచుకొని దేశంలో మళ్లీ మతతత్వం బలంగా విజృంభిస్తున్నదనీ, ఇట్టి సందర్భంలో కాంగ్రెసునుంచి నిష్క్రమించినవారంతా కాంగ్రెసులో తిరిగి చేరి దానిని పటిష్టం చేయడం అవశ్యకమనీ విజ్ఞప్తిచేస్తూ కాంగ్రెసు అధ్యక్షుండు పండిట్ నెహ్రూ కృషక్ మజ్దూర్ ప్రజాపార్టీ అధ్యక్షునికి ఆచార్యకృపలానీకి ఈ వేళ ఒక లేఖ వ్రాసినట్లు తెలుస్తున్నది.

రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల కమిటీలను పునర్నిర్మించడానికి తరుణం దాటిపోయిందని పండిట్ నెహ్రూ తన లేఖలో స్పష్టంచేశారు; కానైతే ఈ ఎన్నికల కమిటీలలో ఈ నిష్క్రమించిన వారికి తగినంత ప్రాబల్యం లభింపజేందుకుగాను ఆయన ఒకమార్గాం ...

...తీర్మానం పండిత నెహ్రూగారిని కోరుతున్నది.

డా॥ భార్గవాకు నెహ్రూ ఆహ్వానము

సిమ్లా, సెప్టెంబరు 28: పంజాబు మాజీ ముఖ్యమంత్రి డా॥ గోపీచంద్ భార్గవాగారు సెప్టెంబరు 27 తేదీన కాంగ్రెసు అధ్యక్షుడగు పండిత నెహ్రూగారిని కలిసికొని మాట్లాడతారు. ఢిల్లీ రావలసిందని డా॥ భార్గవాగారికి ఏ. ఐ. సి. సి. కార్యాలయంనుంచి ఆహ్వానం వచ్చింది. పంజాబు రాజకీయ పరిస్థితులు చర్చకు వస్తవని తెలుస్తున్నది. 26 తేదీని భార్గవాగారు ఢిల్లీకి బయలుదేరి వెళ్లుతారు. కాంగ్రెసు కార్యదర్శులను కూడ డా॥ భార్గవాగారు కలిసికొంటారు.

ప్రజాపార్టీ వర్గాల్లో అధిక సంచలనం

ముద్గల్ ప్రవర్తన విచారణకమిటీ నివేదిక

పార్లమెంటు ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25: శ్రీ హెచ్. జి. ముద్గల్ గారి ప్రవర్తన గురించి విచారణ సంఘంవారు సమర్పించిన నివేదికను పార్లమెంటు ఈవేళ ఆమోదించింది; పార్లమెంటునుండి బహిష్కరించవలసినంతటితప్పిదాన్ని శ్రీ ముద్గల్ గారు చేశారనీ, తన సభ్యత్వానికి రాజీనామా ఇస్తూ డెప్యూటీ స్పీకర్‌కు ఆయన అందజేసిన లేఖ సభకు అమర్యాదాకరమై అందువల్ల సభాగౌరవాన్ని ఇనుమడింపజేస్తున్నదనీ, సభవారు ఒకతీర్మానము చేశారు.

విజయవాడకు ఆంధ్రకాంగ్రెసు పార్లమెంటరీబోర్డు రాక

విజయవాడ, సెప్టెంబరు 25: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు యివాళ యిచటికి వచ్చింది.

దాడిలో పాల్గొన్న అఫ్రీదీ జాతినాయకుల ప్రకటన

పాకిస్థాన్ అధికార్లతోడ్పాటుతో సంస్థాన గ్రామాల దోపిడి వైనం

బొంబాయి, సెప్టెంబరు 2: కాశ్మీరు సంస్థానంపై ఇకముందు జరిగే మతయుద్ధాలలో సరిహద్దుప్రాంతపు కొండజాతులవారు పాల్గొనరని 1947 లో కాశ్మీరుపై జరిగిన దాడిలో పాల్గొన్న అఫ్రీదీ జాతి నాయకులు ముగ్గురు స్పష్టంగా ప్రకటించారు.

1947 అక్టోబరులో కాశ్మీరుపై దాడి ఏవిధంగా జరిగింది వివరిస్తూ వారు ఒక ప్రకటన చేశారు.

అఫ్రీదీ జాతినాయకులు మాలిక్ వలీఖాన్, మాలిక్ సయ్యదు అహ్మద్, మాలిక్ జలాల్‌ఖాన్ తమసంతకాలతో ఉన్న ప్రకటనను సెప్టెంబరు 4 వ తేదీని కాబూల్‌లో "ఖైబర్" పత్రిక లండన్ విలేఖరి శ్రీడి. వి. ... కగరు అందచేశారు. దానిలో ఇలా ఉన్నది.

కాశ్మీరుదాడిలో పాల్గొన్న మా జాతివారి పరిస్థితిని, పఠానుల వైఖరిని స్పష్టపరిచే నిమిత్తం ఈ ప్రకటన చేస్తున్నాము. 1947 అక్టోబరు దాడిలో మేము మొత్తం 10,000 మంది సైనికులతో కలిసి పాల్గొన్నాము. సరిహద్దు ప్రాంతంలోని పఠానులు దోపిడిచేసే ఉద్దేశ్యంతో కాశ్మీరుపై దాడి చేశారంటూ పాకిస్థాన్ విదేశాంగ మంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ భద్రతా మండలిలో ప్రకటించారు. ఆయన ప్రకటన అబద్ధం. మా అంతట మేము కాశ్మీరుపై దాడికి పూనుకొనలేదు. పాకిస్థాన్ ఏర్పడిన వెంటనే లియాకత్ అలీఖాన్ ప్రభృతి పాకిస్థాన్ నాయకులు రావల్పిండికి వచ్చి మా సహాయం అర్థించారు. పాకిస్థాన్ ముస్లిం రాజ్యమనీ, కాశ్మీరులోని ముస్లిం సోదరుల విముక్తికి ...

...జాతులవారి స్వాతంత్ర్యం సురక్షితమనీ, బ్రిటిష్ పాలకులవలె మా ప్రాంతంలో జోక్యం చేసుకొననమనీ వారు హామీ ఇచ్చారు. వీరు స్వతంత్రులు, మా ఇచ్ఛవచ్చిన విధంగా మీరు జీవించ వచ్చునంటూ లియాకత్ అలీ రావల్పిండిలో జరిగిన జిర్గాలో చెప్పారు. కపటం తెలియని మా జాతివారు ఆ మాటలు నమ్మి, మత రక్షణకు కాశ్మీరు వెళ్ళారు.

ఆసమయంలో మావద్ద తుపాకులు, మందుగుండు సరకులుకూడా లేవు. పాకిస్థాన్ ప్రభుత్వం మాకు తుపాకులు, కార్ట్రిడ్జస్, మరతుపాకులు, చేతిబాంబులు వగైరా సరఫరా చేసి, మిలిటరి లారీలు, పెట్రోలు ఇచ్చినది. పాకిస్థాన్ గుండా మేము కాశ్మీరు వెడుతూ ఉన్నప్పుడు పాకిస్థాన్ అధికారులు మాకు స్వాగతమిచ్చి, ఇస్లాం మత రక్షకులంటూ మమ్మల్ని ప్రశంసించారు.

"కాశ్మీరుపై దాడికి పాకిస్థాన్ సైన్యాధికారులు ఆధిపత్యంవహించి, నడిపించారు. పాకిస్థాన్ అధికారులే కాశ్మీరులో గ్రామాలు దోచుకొనమని మమ్మల్ని ఆదేశించారు. ఆ గ్రామాలలోనివారుకూడా మావలెనే మహమ్మదీయులని తెలుసుకొనడంతో మాకు విపరీతమైన బాధ కలిగింది. తమ విమోచనానికై వచ్చిన తోడివారే తమ గ్రామాలు దోచుకుని, తమ స్త్రీలపై అత్యాచారాలు చేయడానికి పూనుకొనడంతో కాశ్మీరు ముస్లిములకు దిక్కుతోచకుండా పోయింది. ఇక మా మహమ్మదీయ సోదరుల గృహాలు ...

రాష్ట్రావతరణ ఛాయ కన్పించనందుకు స్వామిజీ మనోవేదన

ఆచార్య వినోబాభావేకు మరొక తంతి విజ్ఞప్తి

గుంటూరు సెప్టెంబరు 25: ప్రాయోపవేశ దీక్ష విరమించి ఆరు రోజులు కావస్తున్నా, ఆంధ్రుల ఆశయం సిద్ధించే సూచనలేవీ పొడగట్టనందుకు తన మనోవేదనను వెల్లడిస్తూ స్వామిజీ, ఆచార్య వినోబాభావేకు తంతి పంపారు. "యిదమిద్ధమైన ఫలితాలు లేకుండా ఆంధ్రరాష్ట్ర సమస్యను వదలివేసే కన్నా, మహాయజ్ఞంలో తను బలియై పోవడాన్నే ఆంధ్రులు ఒప్పుకొని ఉండేవారు" అని స్వామిజీ తన తంతిలో తెలియజేశారు.

స్వామి సీతారాం, తమ అనుచరులైన చలపతిరావు, ఆంజనేయులగార్లతో కలసి యీ మధ్యాహ్నం యిచ్చటికివచ్చారు. ఆయన ఆరోగ్యం క్రమేణా చక్కబడుతున్నది: బలహీనత దుర్బలత మాత్రం యింకా జ్వరం తగులుతూనే ఉన్నది.

సత్యాగ్రహం తప్పదా?

గుంటూరు, సెప్టెంబరు 24: స్వామిజీ ప్రభృతుల ప్రాయోపవేశ దీక్షారంభంలో ఆంధ్రులలో భిన్నాభిప్రాయాలు కన్పించినా, దీక్షా విరమణకు మాత్రం యావదాంధ్రులు — రాయలసీమవారు సహా — ఏకగ్రీవంగా తమ సంతోషాన్ని వెల్లడిస్తున్నారు. స్వామిజీ, ఆంధ్ర ... కాంగ్రెసు అధ్యక్షులు నెహ్రూ ఆహ్వానం పంపితే, స్వామిజీ ఢిల్లీ వెళ్లడం సంభవించవచ్చు.

మళ్లా తిరుపతి వెంకటేశ్వరస్వామి సన్నిధికి వెళ్లాలని స్వామిజీ సంకల్పమైనట్లు తెలుస్తున్నది. ప్రముఖ కాంగ్రెసు నాయకుల సమావేశం జరపాలనే సంకల్పంగూడా ఆయనకు గాఢంగా ఉన్నది.

రాష్ట్ర సాధనకు సత్యాగ్రహం అవసరమవుతుందేమో నన్న అనుమానం స్వామిజీ సన్నిహితులలో లేకపోలేదు. భారత ప్రధాని స్వామిజీ కోరికల నెంతవరకు మన్నించగలరో చూచిగాని భవిష్య త్కార్యక్రమం నిర్ణయింపబడదు. సత్యాగ్రహ కార్యక్రమ వివరాలు పరిశీలించి, యిన్నట అక్టోబరు 7 వ తేదీన జరుగబోవు ఆంధ్రరాష్ట్ర ప్రజాపరిషత్తుకు నివేదిక సమర్పిస్తారు.

గ్రహం నివేదికపై భద్రతామండలి చర్చ

అక్టోబరు 8-12 తేదీల మధ్య జరిగే అవకాశం

ఐ. రా. సమితి సెప్టెంబరు 24: కాశ్మీర్ వ్యవహార పరిష్కారమునకై అయిక్యరాజ్యసమితిచే మధ్యవర్తిగా నియమింపబడిన డా॥ గ్రహం నివేదిని అయిక్యరాజ్యసమితికి నివేదించబడును. ఈ నివేదికపై భద్రతామండలిలో అక్టోబరు 8, 12 తేదీలమధ్య చర్చజరుగగలదని తెలియుచున్నది.

ప్రజాపరిషత్తుకు ఎన్నికోబడు నిమిత్తమై అభ్యర్థులుగా మండగోరి దరఖాస్తులు చేసినవారిలో చాలా మంది దరఖాస్తులను రిటర్నింగు ఆఫీసర్లు త్రోసివేశారు. అభ్యర్థులను ఉండవలసిన యోగ్యతార్హతలన్ని యు లేని యెడల అట్టివారి దరఖాస్తులను త్రోసివేయుటకు రిటర్నింగు ఆఫీసర్లకు సంపూర్ణాధికారం కలదు. వారి నిర్ణయములను పునర్విచారణ చేయుటకు సమర్థత గల విచారణకర్తలవల్లనే అట్టి నిర్ణయములు రద్దుకాగలవు. గవర్నమెంటు ఆర్డరువల్ల రద్దుకావాలవు. ఈ ఎన్నికల నామినేషను దరఖాస్తులగురించిన తగాదాలనుగూర్చి విచారణ చేయుటకై క్రొత్త ఎన్నికలవల్ల ఏర్పడిన రాజ్యాంగపరిషత్తు ఒక విచారణ మండలిని ఏర్పాటు చేయునని తెలియుచున్నది.

మంత్రివర్గంలో చేరుటకు వెంకట్రావుగారి నిర్ణయం: నేడే పదవీ ప్రమాణ స్వీకారం

మద్రాసు, సెప్టెంబరు 25: మదరాసు ప్రభుత్వ ముఖ్యమంత్రి కుమారస్వామిరాజాగారు నేడు పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ కళా వెంకట్రావు గారిని ఆరోగ్యమంత్రిగా ...

... గ్రెసు మాజీప్రధాన కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావుగారు, మద్రాసు మంత్రివర్గంలో చేరుటకు అంగీకరించినట్లు తెలియవచ్చింది. ...

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం

మద్రాసుకు వెంకట్రావుగారి ప్రయాణం

(స్వ. వి.)

కాశ్మీరు ఎన్నికల ఫలితములు

'హోమియోపతి' పరిగణన

—(౦)—

బొంబాయి ఎసెంబ్లీలో బిల్లు ప్రతిపాదన

పూనా, సెప్టెంబరు 24: హోమియోపతి వైద్యవిధానాన్ని గుర్తించే ఒక బిల్లును నేడు బొంబాయి ఆరోగ్యశాఖ మంత్రి డా॥ గిల్డర్‌గారు రాష్ట్రీయ ఎసెంబ్లీలో ప్రతిపాదించారు. "భారత ప్రభుత్వమువారు యేర్పరిచిన హోమియోపతిక్ విచారణ సంఘ సంఘాను పురస్కరించుకొని ఈ బిల్లును ప్రతిపాదిస్తున్నాము. హోమియోపతి వైద్య విధానానికి ఒక బోర్డు (సంఘం) ఎయమించేందుకు ఈ బిల్లులో యేర్పాటు కలదు. ఈ వైద్య విధానంలో పాఠ్యక్రమాన్ని, పరీక్ష విధానాన్ని క్రమబద్ధం చేయడము హోమియోపతిక్ వైద్య బోధనా సంస్థలను గుర్తించే విషయంలో సలహాయివ్వడము ఈ సంఘ కర్తవ్యమై వుంటుంది. ప్రస్తుతం హోమియోపతిక్ వైద్య విధానాన్ని బోధించే సంస్థ బొంబాయి రాష్ట్రంలో లేవు" అని డా॥ గిల్డరు చెప్పారు.

ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాల సెలక్షన్లపై కేంద్రకమిటీకి అపీలు

అక్టోబర్ 15లోగాపంపాలనికాంగ్రెస్‌కార్యదర్శి ప్రకటన: వివిధప్రాంతాల్లో ఎన్నికల సన్నాహాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24: రాబోయే ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులుగా పోటీ చేసేవారి ఎన్నిక విషయంలో ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘాలుచేసే సూచనలవల్ల ఆక్షేపణలు తెలియపరచడానికి అక్టోబరు 15 వరకు వ్యవధి ఇవ్వడానికి కాంగ్రెసు కేంద్ర ఎన్నికల సంఘం నిశ్చయించినది.

ఈ విషయం వెల్లడిచేస్తూ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ యం. శ్రీనివాసమల్లయ్య ఇలా సూచించారు:— "తత్సంబంధమైన ఆక్షేపణలు అప్పీలున్న పరిష్కారం కావడంలో ఆలస్యం జరుగకుండా చూడడానికిగాను ఆయా వ్యక్తులు తమ అప్పీల్సుకాని ఆక్షేపణలుకాని సరాసరి అఖిలభారత కాంగ్రెసు కార్యాలయానికి, వాటినకళ్లను ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘాలకు పంపాలి"

గిరిగారి పోటీ

మద్రాసు, సెప్టెంబరు 24: సింహళంలో ఇదివరలివరకు భారత హైకమిషనర్‌గా వ్యవహరించిన శ్రీ వి.వి. గిరిగారు కాంగ్రెసు అభ్యర్థిగా పార్లమెంటు ప్రజాప్రతినిధుల సభకు పోటీ చేయడానికి దరఖాస్తు పెట్టుకున్నారు. విశాఖపట్టణం జిల్లాలో ఒక నియోజకవర్గంనుండి పోటీ చేయడానికి తనను ఎన్నుకొన వలసిందని ఆయన ఎన్నికల సంఘాన్ని అభ్యర్థించారు.

డా. మత్తయ్, రామస్వామి మొదలియార్, సర్ సి. పి. అభ్యర్థిత్వాలు

భారతప్రభుత్వ మాజీ ఆర్థిక శాఖమంత్రి డాక్టర్ జాన్ మత్తయ్ ... సంస్థానంలోని కోటయమ్ నియోజకవర్గంనుండి పార్లమెంటు ప్రతినిధులసభకు పోటీ చేస్తారని నేడిక్కడ విశ్వసనీయంగా తెలుస్తున్నది. ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తారనీ, ఆయనను సోషలిస్టులు బలపరుస్తారనీ తెలుస్తున్నది.

శ్రీ ఎ. రామస్వామి ముదలియార్ మద్రాసు నగరంనుండి పార్లమెంటు ప్రతినిధులసభకు పోటీ చేయనున్నారు. ... సి. పి. రామస్వామి అయ్యర్ ... జిల్లా నుండి పార్లమెంటుకు పోటీ చేస్తారని కూడా తెలుస్తున్నది.

విజయవాడనుంచి పార్లమెంటుకు రంగాగారి పోటీ

విజయవాడ, సెప్టెంబరు 24: కృష్ణా జిల్లా కృషక్ మజ్దూర్ లోకపార్టీ మహాసభ సెప్టెంబర్ 29 నాడు జవహార్ ...

...

కమ్యూనిస్టులతోఎన్నికలపొత్తు

విజయవాడ, సెప్టెంబరు 24: ...

(2-వ పేజీ చూడుడు)

విజయవాడలో కేంద్రమ్యూజియం స్థాపనావకాశం

భారత పురావస్తు పరిశోధక శాఖ డైరెక్టర్ డి. యస్. వాట్స్ ప్రకటన

విజయవాడ, సెప్టెంబరు 24: "మొహంజొదారో — హరప్ప పాకిస్థాన్‌లో కలిసిపోయిన తర్వాత, క్రీస్తుపూర్వం దాదాపు 2 వేల ఏళ్ల నాటి నాగరికతను తెల్పే చారిత్రక చిహ్నాలు ఇండియాలో లేకుండా పోయాయి. ప్రస్తుతం ఇండియాలో ... జెదారో హరప్ప నాగరికత నాటికి ప్రస్తుతపు భారత ప్రదేశ మనబడే సరిహద్దుల్లో ఎలా ఉండేది సాక్ష్యంలో సహా చరిత్రలో ఉంటుంది. ప్రస్తుతం రాజాస్థాన్‌లోని సరస్వతీ లోయలో బికనీర్ వద్ద పరిశోధన ప్రారంభమయింది. అక్కడి శిల్పాలను, సమాధులను బాగా పరిశోధిస్తే మనకు క్రీ॥ పూ॥ ఏడు శతాబ్దాలనాటి నాగరికతా విశేషాలు లభిస్తాయి" అని భారతప్రభుత్వపు పురావస్తు శాఖా డైరెక్టరు జనరల్ శ్రీ మహాదేవ స్వరూపవాట్స్ చెప్పారు.

దక్షిణాదివగల చారిత్రిక క్షేత్రాలను గురించి, యాత్రికులకు ఉపకరించే పుస్తకాలను ఇంతవరకు ప్రభుత్వం ప్రచురింపలేక పోయిందని వాట్స్‌గారు ఒప్పుకొన్నారు. ... దబ్బు ... యాత్రికులకు పనికొచ్చే ప్రభుత్వముద్రణాలయం వారికి వీలుపడకుండా ఉన్నదని కూడా చెప్పారు. ప్రదర్శనాలయాలను స్థాపించటం రాష్ట్ర ప్రభుత్వాల కర్తవ్యమని, వారు అలాచేస్తే కేంద్ర ప్రభుత్వం సహకరించగలదని శ్రీ వాట్స్ తెలిపారు.

నేడు శ్రీ వాట్స్, పురాతత్వశాఖ యొక్క విశాఖపట్నపు కేంద్ర సూపరింటెండెంట్ శ్రీ కృష్ణస్వామి, అసిస్టెంట్ సూపరింటెండెంట్ డా॥ సుబ్రహ్మణ్యం, కలెక్టర్ ఆఫీసర్ శ్రీ నటరాజన్‌తో కలసి విజయవాడలో అక్కన్న మాదన్న అలయాల్ని, జమ్మిదొడ్డిని, మొగల్రాజపురం గుహల్ని పరీక్షించివచ్చారు. ...

కామన్వెల్తు ముడిసరకుల సమావేశం

లండన్, సెప్టెంబరు 24: ... రాజ్యాలు, 35 బ్రిటిష్ వలస ప్రాంతాల ప్రతినిధులు నేడిక్కడ రహస్యసమావేశం ప్రారంభించారు.

బ్రిటిష్ మంత్రి రిఛర్డ్ స్టోక్సు మొదటి సమావేశానికి అధ్యక్షత వహించారు. సమావేశానికిగాను తయారుచేయబడిన ఎజెండాలో నాలుగు దర్యాప్తు ... అంశాలు ఉన్నవి. వాటిలో మొదటిది ముడి సరకుల ప్రస్తుత పరిస్థితి పరిశీలన.

కేంద్ర ప్రభుత్వం లిఖితపూర్వకంగా మదరాసు ప్రభుత్వంతో సహకరించి, అందుకు అవసరమైన సాధన సామగ్రిని సమకూర్చుతుంది. ... "రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించవలసిన విషయం".

"సత్వర రాష్ట్రసిద్ధికి అనువైన వాతావరణం సృష్టిస్తాను"

స్వామి సీతారాంకు వెంకట్రావుగారి హామీ

(స్వకీయవిలేఖరి)

విజయవాడ, సెప్టెంబరు 25: ప్రాయోపవేశం ఫలితంగా ఆంధ్రులకు అనుకూలంగా మారిన పరిస్థితిని ...

...

(2-వ పేజీ చూడుడు)

గంటల పంచాంగం

ఖర సం॥ భాద్రపద బ॥ ఏకాదశి 1951 సం॥ సెప్టెంబరు 26 బుధవారం బు॥ ఏకాదశి తె 5-37 పుష్య సా 7-16 వర్జ్యం లేదు.
బు॥ ద్వాదశి సెప్టెంబరు 27 గురువారం గు॥ ద్వాదశి 24-0 ఆశ్రే రా 9-26 వర్జ్యం ప 9-13 ల 10-58 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన నరవర, యప్రియము తన మనంబున కగు దా నొరులకు నవిసేయకునికి పరాయణము పరమధర్మపథములకెల్ల (మహాభారతము)

ఖర సం॥ భాద్రపద బ॥ ఏకాదశి
బుధవారం

ముడిపదార్థాల సమస్య

మళ్లీ యుద్ధం రాకతప్పదనే భావంతో అమెరికా దాదాపు రెండేళ్లుగా ముడి పదార్థాలను నిలవచేయ నారంభించింది. అందు వల్ల ముడిపదార్థాలధరలు విపరీతంగా పెరిగిపోవడమే గాకుండా, అమెరికాకు తప్ప మిగతా దేశాలకు ప్రధాన పరిశ్రమలకు అవసరమైన ముడిపదార్థాలు లభించడమే కష్టమైపోయింది. [illegible]

...మహాతబ్ గారు మరిచిపోయి ఉండరు. ప్రస్తుతం పాకిస్థాన్ భారత దేశాల మధ్య ఏర్పడిన వాణిజ్య ప్రతిష్టంభనమును తొలగించమని మహాతబ్ గారు బ్రిటన్ను అర్థించడం వెనుకటి విధానానికి అనుగుణంగా లేదు. పాకిస్థాన్ "సహాయ నిరాకరణ" విధానంవల్ల ఏర్పడిన ప్రత్తి, జనుము కొరతను తీర్చడానికి భారత ప్రభుత్వ వ్యవసాయ శాఖ ఇప్పటికి రెండు సంవత్సరాలుగా ప్రయత్నిస్తున్నది. ఆ ప్రయత్నాలు ఫలప్రదం కావడానికి తీసుకోవలసిన చర్యలను గురించే భారత ప్రభుత్వం విచారించవలసి యుండును.

లండన్ సమావేశం ఈ సమస్యను చర్చించవచ్చును. పాకిస్థానుకు సలహా ఇవ్వవచ్చును కాని అందువల్ల మహాతబ్ గారు ఆశించిన ఫలితాలు ప్రాప్తించవు. కాశ్మీరులాంటి క్లిష్ట సమస్యనే ఇరుపక్షాలూ సంప్రతింపులద్వారా పరిష్కరించుకోవడం మంచిదని భారత ప్రభుత్వం అభిప్రాయ పడినప్పుడు ఈ వ్యవహారంలో లండన్ సమావేశ మధ్యవర్తిత్వ సరిష్కారాన్ని అభ్యర్థించడం వివేకవంతమైన పనిగా కన్పించదు.

కేసరపల్లి పొలాల్లో నాగేంద్రుని ప్రత్యక్షం

[illegible]

దైవాన్ని ఆరాధిస్తున్న వృషభరాజు

[illegible]

శ్రీ ప్రకాశంపంతులుగారి ఆరోగ్యాభివృద్ధి

[illegible]

మౌంట్ బాటెన్ దౌత్యం....(4)

కాశ్మీర్ సమస్యను రాజీమార్గాన పరిష్కరించడానికి మౌంట్ బాటన్ తీవ్రకృషి

సమితి వల్లనే ఈ వ్యవహారం తేలాలని భావం

ప్రభుత్వభవనం: న్యూఢిల్లీ, గురువారం. డిశెంబరు 11, 1947.

కాశ్మీరు వ్యవహారం రాజీమార్గాన్నే పరిష్కారం కావాలని మౌంట్ బాటెన్ అభిమతం. ఇందుకు ఆయన భారత, పాకిస్థాన్ ప్రధాన మంత్రులను ఢిల్లీలోనూ, లాహోరులోనూ సమావేశ పరిచారు. ఏమీ ప్రయోజనం లేకపోయింది. ఢిల్లీ సమావేశంవల్ల ఏర్పడిన ఆశలు లాహోర్ సమావేశంలో నిరాశలైపోయినవి. అప్పుడే లార్డు మౌంట్ బాటెన్ ఇక ఈ వ్యవహారం సమితి ప్రమేయంవల్లనే పరిష్కారం కావాల్సి ఉందనే నిర్ణయానికి వచ్చారు. వెంటనే లియాఖత్, నెహ్రూలకి సూచించారు. పాకిస్థాన్ ప్రధానమంత్రి అప్పటికప్పుడే అంగీకరించారు. నెహ్రూ ఎటూ చెప్పలేదు. ఈ విషయాలన్నింటినీ ఎలన్ కాంబెల్ ఈ నాల్గవవ్యాసంలో వివరించారు

దిక్కొండలద్వారా నేను, మౌంట్ బాటెనుతో జరిపిన సుదీర్ఘ సమాలోచనవల్ల నేను, జరిగిన పదిహేను రోజులుగా కాశ్మీర్ సమస్య ఎలాగున్నది సాకల్యంగా తెలుసుకుంటూ నే వున్నాను. ఈ పదిహేనురోజుల్లోను ఒక్క సంవత్సరంలో గాని జరగ డానికి వీలులేనంతటి మహాప్రయత్నం కొనసాగింది. ఒక్క స్వదేశీసంస్థానం కారణంగా పెందుకొన్న దురభిమానాలతో భారతవర్షం విచ్ఛిన్నం కారాదన్న పట్టుదలతో అభినివేశంతో, ఎలాగైనా ఈ అంతరాన్ని అనుసంధానం చేదామని మౌంట్ బాటన్ నిర్వ... [illegible]

...కాండిశీకుల పునరాగమన సౌకర్యాలు మొదలైనవి వున్నాయి.

ఈవిధంగా ఇస్మేకృషివల్ల ఈ సమావేశం అంతాన ఏర్పడిన పరిస్థితి ఎట్లా వున్నదంటే, నెహ్రూ ఈసభలో కొన్ని కొన్ని వివరాలను మాత్రం విమర్శించారు. కాశ్మీర్ లో అబ్దుల్లా ప్రభుత్వంపోయి స్వతంత్ర ప్రభుత్వం ఏర్పడాలని ఇరుకక్షులవారూ బ్రాహ్మీగా తిమతను బలాలను ఉపసంహరించారని నిష్పాక్షికంగా జనవాక్య నిర్ధారణ జరగాలని కరాచీలో నే పట్టుపట్టి ఢిల్లీకి... [illegible]

...దాకా నడిచింది. యీ సుద్ర రాత్రి భోజనాలకు గాను ఒకసారి మాత్రం లేచారు. ఈ సమావేశం ముత్తంపూడ... [illegible] సమాలోచనలు సాగినాయి. రాజీ కుదర్చడంలో ఎలా వచ్చేటప్పటికి, తనకు ఎన్ని పద్ధతులు తెలుసో అన్ని పద్ధతులను మౌంట్ బాటెన్ ఉపయోగించారు. కాని లాభం లేకపోయింది. ఇక ఈ సమస్య ఇట్లా తేలేదికాదని, బహిరంగ... [illegible]

కాశ్మీర్ సమస్యా పరిష్కార మార్గం

[illegible]

లాహోరు సమాలోచనలు

[illegible]

వెంకట్రావుగారి హామీ

1-వ పేజీ తరువాయి

వెంకట్రావుగారితోపాటు, మునిపల్లె చిట్టి, గొట్టిపాటి బ్రహ్మయ్యగారలు కూడా స్వామీజీని దర్శించారు. వీరంతా వివేకాశ్రమంలో 2 గంటలసేపు గడిపారు.

ఆంధ్రపత్రిక తెనాలి విలేకరి ఇలా వ్రాస్తున్నారు.

వివేకాశ్రమంలో స్వామీ సీతారాంను కలుసుకొని వెంకట్రావు గారు నిన్న సాయంత్రం 4 గం॥ లకు యింటికి వచ్చారు. మా విలేకరి వెంకట్రావుగారిని సందర్శించగా, విశాలాంధ్ర సంఘ నిషేధిక స్వామీజీ నిరాహారదీక్ష సంబంధించిన సమస్యలను స్వామీజీతో చర్చించానని చెప్పారు. ఆంధ్రరాష్ట్రం విషయంలో ఆంధ్రులందరూ ఏకమత్యంగా ఉన్నారని పండిట్ నెహ్రూకు తెలుపుటకు గాను, వెంకట్రావు గారు యీ కొద్దిరోజులు ఏకమత్యసాధనకు ప్రయత్నిస్తారని నమ్మకంగా తెలుస్తున్నది.

కేంద్రమంత్రి శ్రీప్రకాశ్ అభిప్రాయం

విజయవాడ, సెప్టెంబరు 24: సంస్రెంగి కేశవరావుగారికి కేంద్ర ప్రభుత్వపు మంత్రి శ్రీ శ్రీ ప్రకాశ్ ఒక ఉత్తరంవ్రాస్తూ "త్వరలో ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి ఉచితమైన, న్యాయమైన ఏర్పాటు జరగటం సాధ్యమౌనని ఆశిస్తున్నాను" అని తెలియజేశారు. (స్వ. వి.)

ప్రధాని నెహ్రూకు కూర్మయ్య గారి విజ్ఞప్తి

[illegible]

ఎ. బి. షెట్టిగారి అభిప్రాయం

[illegible]

జార్జిరాజు ఆరోగ్యస్థితి

[illegible]

ప్రదేశ్ కాంగ్రెస్ సెలెక్షన్లపై అపీలు

(1 వ పేజీ తరువాయి)

[illegible]

ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘాధ్యక్షుల సమావేశం

బెంగుళూరు, సెప్టెంబరు 25: కాంగ్రెసు అధ్యక్షుడు పండిత నెహ్రూ వచ్చేనెల మధ్యభాగంలో ఢిల్లీలో అన్ని ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘాల అధ్యక్షులు, సభ్యుల సమావేశం ఏర్పాటు చేసినట్లు మైసూరు ప్రదేశ్ కాంగ్రెసు సంఘ అధ్యక్షుడు శ్రీ కె. హనుమంతయ్య నేడిక్కడ ప్రకటించారు. ఆ సమావేశములో కాంగ్రెసు అభ్యర్థుల ఎన్నికకు సంబంధించిన విషయాలపై చర్చలు జరుగుతాయని ఆయన చెప్పారు.

అ. భా. కాం. కమిటీ ఉత్తర్వులు

ఢిల్లీ, సెప్టెంబరు 25: రాబోయు ఎన్నికలకు ఆయా సభ్యత్వ స్థానములకు కాంగ్రెసు పార్టీతరఫున అభ్యర్థులుగా నుంచవలసినవారిని సిఫార్సు చేస్తూ నామినేషను కాగితాలను అక్టోబరు [illegible] లోగా అఖిలభారత కాంగ్రెసు కమిటీకి పంపవలెనని ఆయా ప్రదేశ్ కాంగ్రెసు ఎలక్షను కమిటీలకు అ. భా. కాంగ్రెసుకమిటీ ఉత్తర్వులను పంపించింది. ఎటువంటి సందర్భ కారణాలవల్లనైనను యీ తేదీని మార్చుటకు వీలులేదని తెలియజేయబడింది. ఎవరి పేర్లను ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలు సిఫార్సు చేసినవో, వారికి అందుకు సంబంధించిన తెదిరికలకు అక్టోబరు 4వ తేదీనాటికి ఫలానా... [illegible]

...గాను రాజ్యాంగబట్టం ప్రకారంగాను ఏయే నియమ నిబంధనలను పాటించవలెనో తత్సంబంధమైన వ్యవహార ప్రతినిధులతో సంప్రదించి వారి ద్వారా నామినేషను కాగితాలను సక్రమంగా నమోదు చేయించాలి. ఎన్నికల నిబంధనలు తెలిసిన వకీలుద్వారా యీపని కావాలి. ప్రదేశ్ ఎలెక్షను కమిటీలన్నిటికి కాం. కమిటీ కార్యాలయము ఇటుని తెలిపింది.

మదరాసు

మదరాసు.

బంగారు-వెండి వేలముల్లో [illegible] సవరను 1-8 ఎద్దుడుబొమ్మ పేట్యూటాన్సుకె రూ. 77-4-0 పెట్టాబంగారు తులం 112 0 0 మూన బంగారు 109.0.0 పీసువెండి తులం 100-8 (శెర) 190.8.0 వెండి తులం 1 8 1.15.0.

వేరుశెనగ: (531 పౌ 1-8 ఎద్దుకొపా గిడ్డంగుల మెషీన్ - పేట్యూటాన్సుకె సహా)

పరాని	రు. 183-0
కదిరి	రు. 185-0

వేరుశెనగనూనె ఎద్దుపెట్లర్ బిలో 3% నామినల్ (500 పౌ.) రు. 357. 358
కింగాయ నూనె (37½ పొండుల గల డబ్బా)


ఒకటి- ఏ బ్రాండ్	
క్వాలా	రు. 39-14 9
యస్. బ్రాండ్	40.0-0


ఆముదం
500 పొండుల గల బారువ ఒకటికి


"అడవరనార్"	రు. 400.0 0
నరసారావుపేట"	రు. 410-0-0


పంచదార

షుగరార్	రు. 103. 4-8
హాస్పెట	రు. 103-14 5









మద్రాసు రాష్ట్రంలో ఆకలి చావులు

హైకోర్టు తీర్పుల వివరాలు: తిరుమలరావుగారి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24: సెప్టెంబరు 6వ తేదీన మద్రాసు హైకోర్టు వారు యిచ్చిన తీర్పులో ఆకలి మరణాల విషయమై ప్రస్తావన కలదు. ఆహార షెూరుంగూర్చి, ఆకలి మరణాలనుగూర్చి న్యాయమూర్తులు ప్రస్తావించారు. ఈ ప్రస్తావన విషయమై నివేదిక పంపాలని కేంద్ర ప్రభుత్వం వారు మద్రాసుప్రభుత్వాన్ని కోరారు. ఇంకా నివేదిక అందలేదు" అని ఆహార శాఖ ఉపమంత్రి శ్రీ తిరుమలరావుగారు శ్రీ గంగాధరశివాగారి ప్రశ్నకు సమాధానమిస్తూ నేడు పార్లమెంటులో చెప్పారు. 'పరిస్థితుల నెదుర్కొనడానికి మద్రాసు ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చెస్తున్నది. వివిధ ప్రాంతాల్లో 7,400 చవకధర దుకాణాలను వారు తెరిచారు. సహాయ కార్యక్రమానికి వారు దాదాపు 4 లక్షల రూపాయలు వెచ్చించారు' అని ఉపమంత్రి చెప్పారు.

ధాన్యం దిగుమతులు

ఈ సంవత్సరం మొదటి 7 మాసాల్లో దేశంలోనికి 26,21,000 టన్నుల ఆహార ధాన్యాలు దిగుమతి అయినవి. ఈ ధాన్యం ఖరీదు రవాణా చార్జీలతో సహా 108 కోట్ల రూపాయలు. యీ ధాన్యంలో భారతీయ నావలు 1,79,000 టన్నుల ధాన్యం తీసుకొని వచ్చినవి. అని ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ తిరుమలరావుగారు చెప్పారు. భారతీయ నావలు యింకా యెక్కువగా ధాన్యం తీసుకొని రావడానికి గల చర్యల విషయమై ఒక సభ్యుడు ప్రశ్నించగా ధాన్యాన్ని తీసికొనిరాగల భారతీ స్టీమర్లనన్నిటిని తాము ఉపయోగించుకొంటున్నట్లు శ్రీ రావుగారు తెలిపారు.

నగరానికి బియ్యం సప్లయి

మదరాసు, సెప్టెంబరు 24: మదరాసు నగరంలో బియ్యం నిలవ స్థితి యీ వారం లెక్కల బట్టి కొంతవరకు అభివృద్ధి గాంచినదని తెలిసింది. మదరాసు కొచ్చి రేవులకు యీ వారంలో విదేశీయ బియ్యం కొంత వచ్చింది.

సెప్టెం 20 తేదీని మదరాసు నగరంలో 5881 టన్నుల ఉప్పుడు బియ్యం, 216 టన్నుల పచ్చిబియ్యం రెండు కలిసి 24 రోజులకు సరిపోగల సరుకు ఉండింది. క్రితం వారం 15 రోజుల సరుకు మాత్రమే నిలవ యుండెను.

పచ్చిబియ్యం నిలవ ఇంకా తక్కువగానే వుండుటవల్ల కొన్నాళ్లవరకు పచ్చి బియ్యంతోపాటు సగం ఉప్పుడు బియ్యం యిచ్చే ఏర్పాటు ఉండునని తెలుస్తోంది.

మలబారు, దక్షిణ కనరా జిల్లాల్లో కొత్తపంట చేతికి అందుచున్నందున ఆ జిల్లాలు సంబంధించినవరకు ప్రభుత్వ బాధ్యత కొంత తగ్గినట్లు తోచుచున్నది. మలబారులో సెప్టెం 18వ తేదీతో అంతమైన వారంలో 1763 టన్నుల ధాన్యం సేకరణ అయింది. మొత్తం మీద అన్ని జిల్లాలలో 7419 టన్నుల బియ్యంపై వారంలో లభించినయి. వెనుకటి వారంలో 5788 టన్నులు సేకరణ జరిగినది.

నందిగామ తాలూకాలో ఆహార కొరత

బందరు, సెప్టెంబరు 28: నందిగామ తాలూకాలో ఆహార కొరతను గూర్చి ఆ తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు రేపాల బుచ్చిరామశేషయ్య శ్రేష్ఠిగారు జిల్లా కలెక్టరాధికారి కిసువ విస్తృతంగా నివేదిక పంపారు.

"ఈ తాలూకా ప్రజలకు ప్రభుత్వం యిస్తున్న ఎర్ర జొన్నలు, రెండు జొన్నల బియ్యంతో క్షుద్బాధ తీరక పెసర గుగ్గిళ్లు తిని కాలం వెళ్లబుచ్చాలని చూస్తున్నారు. కానీ అందువల్ల వారు రోగాలపాలు అవుతున్నారు. రేషన్ షాపులలో కొన్ని కార్డులకు వారానికి మూన్నాటిక సేరు బియ్యం యిస్తున్నారు. అంటేరోజుకు మనిషి 1కి సేరులో 16వ భాగం మాత్రమే తిని బ్రతికి వుండాలని ప్రభుత్వం ఆశించినట్లు అవుతున్నది. ఈ పరిస్థితులవల్ల ముఖ్యంగా కూలీలు పేద ప్రజలు నానా బాధలు పడుతున్నారు. ఆ యిచ్చే ఎర్ర జొన్నలు పుచ్చిపోయి పురుగులు పడుతున్నాయి. ప్రభుత్వాధికారులు యిది గమనించి తగుచర్యలు వెంటనే అనులు జరుపకపోతే నిస్సహాయులైన యీ పేదప్రజలందరూ మృత్యువాత పడగలరని మనవి చేస్తున్నాను."

యస్. యస్. యల్. సి పరీక్షార్థుల దరఖాస్తుల గడువు

మద్రాసు, సెప్టెంబరు 22: 1952 మార్చి నెలలో జరిగే యస్. యస్. యల్. సి. పరీక్షకు హాజరుకాదలచిన ప్రైవేటు విద్యార్థులు, అక్టోబర్ 31వ తేదీలోగా తమ దరఖాస్తులు పంపుకోవాలి. ఉపాధ్యాయులుగా పనిచేస్తుండి మొదటిసారిగాయిప్పుడు పరీక్షకు హాజరవుతున్నవారు తమ దరఖాస్తులను ఇన్స్పెక్టింగ్ ఆఫీసర్లద్వారా అక్టోబర్ 20 లోగా పంపుకోవాలి. గడువుతేదీ నాటికినా పెనాల్టీ ఫీజు 1/- రూ॥తో 15 రోజులదాకా దరఖాస్తులు స్వీకరించే పద్ధతి రద్దుచేయబడింది. కనుక గడువుతేదీ దాటినతరువాత వచ్చే దరఖాస్తులన్నీ నిరాకరింపబడును.

ఆంధ్ర జాతీయ కళాశాల

లలిత కళాశాల పునరుద్ధరణ

బందరు, సెప్టెంబరు 18: స్థానిక ఆంధ్ర జాతీయ కళాశాల పూర్వ విద్యార్థి సుధాం సుకుమార్ రాయిగారు ప్రస్తుతము గ్రామ పరిశ్రమల పర్యవేక్షకులుగా పనిచేస్తూ యిక్కడకు 15 రోజులక్రితం వచ్చివున్నారు. తాము సేకరించిన వస్తువులు, జాతీయ కళాశాలలో మరుగున పడివున్న చిత్తరువులు, విచిత్ర వస్తువులను అమర్చి పౌరులకు ప్రదర్శించారు. ఈ మ్యూజియం నిర్వహణకు గాను సుధాం సుకుమార్ గారు రు. 500/- విరాళంగా యిచ్చారు. ప్రదర్శనం ఆరంభమైన మొన్న ఆదివారమునాడు కళాశాల ప్రిన్సిపాలు ఎస్. టి. జి. వరదాచారి గారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది. కళలను, గృహపరిశ్రమలను సమ్మిళితంచేసే విషయములో పరిశోధనా కేంద్రాలు ఏర్పడాలని సుధా సుకుమార్ అన్నారు. ఈ కళాశాల ఆది నుంచీ చేస్తున్న కృషిని కోలవెన్ను రామకోటేశ్వరరావుగారు వుగ్గడించారు. కలంకారీ పరిశ్రమనుగూర్చి చిన్నకోట సంకటస్వామి నాయుడుగారు ప్రసంగించారు. మ్యూజియం నిర్వహణకు సభికులు రు. 275/- వరకు విరాళాలు యిచ్చారు. బుద్ధిరాజు నాగేశ్వరరావు, వేమూరి నాగేశ్వరరావు, ముదిలి శివకామయ్యగార్లు కళా కేంద్ర పునరుజ్జీవనకు తగు కృషి చేయగలమని తెలిపారు. మ్యూజియం అనరరీ క్యూరేటరుగా పనిచేయ సమ్మతించిన వందవాసి కృష్ణమూర్తిగారి వందనాలతో సభ ముగిసింది. (స్వ. వి.)

బహుభార్యా నిషేధ చట్టం

చెల్లుతుందని హైకోర్టుతీర్పు

మదరాసు, సెప్టెంబరు 24: నేడు హైకోర్టులో న్యాయమూర్తులు పి. సత్యనారాయణరావు, రాజగోపాలన్ గార్లు బహుభార్యా నిషేధ చట్టం రాజ్యాంగ విరుద్ధమైనందున చెల్లదంటూ వచ్చిన 8 అర్జీలను విచారించి ఆ చట్టం రాజ్యాంగ విరుద్ధం కాదని చెప్పి అర్జీలను కొట్టి వేశారు.

ఈ ఎనిమిది కేసులలో అయిదుగురికి రాజ్యాంగం అమల్లోనికి రాక పూర్వం వివాహమైంది. బహుభార్యా నిషేధ చట్టం రాజ్యాంగంలోని 14,15,25 సూత్రాలకు విరుద్ధమనియు అది చెల్లనేరదని దరఖాస్తుదార్లు వాదించారు.

న్యాయమూర్తులు తీర్పు ఇస్తూ మత, సంప్రదాయ, ఆచార విషయాలలో సంఘ క్షేమం దృష్ట్యా శాసించే అధికారం ప్రభుత్వానికి వుంటుందని అభిప్రాయపడ్డారు. హిందూ ధర్మశాస్త్రంలో కుటుంబమును నిలబెట్టేందుకు దత్తత చేసుకొనే అవకాశ మున్నదనియు, అందువలన సంతానంకోసం ద్వితీయవివాహంచేసుకొనే అవసరం వుండదని అభిప్రాయ పడుతూ దరఖాస్తులను కొట్టివేసి బహుభార్యా నిషేధచట్టం చెల్లుతుందని తీర్పు ఇచ్చారు.

సేల్సుటాక్సు అప్పీలు ట్రిబ్యునల్

మదరాసు, సెప్టెంబరు 24: 1939 సం॥ జనరల్ సేల్సుటాక్సు యాక్టు క్రింద ఏర్పరచ వలసిన సేల్సుటాక్సు అప్పీలు ట్రిబ్యునల్ నిర్మాణం పూర్తి అయింది. ట్రిబ్యునల్ కార్యాలయం మైలాపూరు లజవర్ రోడ్ నెం 20 ఇంట్లో ఏర్పాటు చేయబడిందని ట్రిబ్యునల్ కార్యదర్శి తెలియజేస్తూ వున్నారు.

అభ్యుదయ చిత్రకారుల చిత్ర ప్రదర్శనం

మదరాసు, సెప్టెంబరు 24: అభ్యుదయ చిత్రకారుల సంఘంవారి అష్టమ వార్షిక చిత్ర, శిల్ప ప్రదర్శనం 27వ తేదీ ఉదయం 9-30లకు ప్రభుత్వ ఆర్ట్సు అండ్ క్రాఫ్ట్సు స్కూల్ ఆవరణలో జరుగుతుంది. గవర్నరు మాన్య శ్రీ భావనగర్ మహారాజాగారు ప్రదర్శనమును ప్రారంభిస్తారు. ప్రదర్శనం అక్టోబరు 6 వరకు ఉ 9-0 నుండి సా 6-0 వరకు జరుగుతూ వుంటుంది.

"భారత నౌకాదళం వృద్ధి చెందుతోంది"

అడ్మిరల్ పారీ ఉద్ఘాటన

మద్రాసు, సెప్టెంబరు 24: "భారత తీర కోస్తాను రక్షించడానికి భారత నౌకాదళం బలవత్తరమై ఉంది. స్వరాజ్యంవచ్చిన తర్వాత భారత నౌకాదళం వృద్ధి పొందింది. పాకిస్థాన్ విభజన వల్ల కలిగినలోటు పూర్తి అయింది." అని భారత నౌకాదళ సేనాని అడ్మిరల్ పారీ నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో చెప్పారు.

పారీ ఇలా చెప్పారు: "పాకిస్థాన్ విభజనవల్ల కరాచీలో నౌకా పాఠశాల ఉండిపోయింది. అందువల్ల కొచ్చిన్ లోను, బొంబాయిలోను నౌకాదళంవారికి తర్ఫీదు ఇవ్వడానికి ఏర్పాట్లు జర్గినవి. ఇంకా ఏర్పాట్లు వృద్ధి చేస్తున్నాము. భారత నౌకాదళం పూర్తిగా భారతీయులచే నిర్వహించబడటానికి ఇంకా సాంకేతిక ప్రవీణులు అవసరం. భారత నౌకాదళంపూర్తిగా భారతీయమయినా ఆయా దేశాలవారు నౌకాదళ ఉద్యోగులను కూర్చుకుంటూ ఉండడంవల్ల ఆయా దేశాల అనుభవం, విజ్ఞానం పరస్పరం వినిమోగించుకోగలం. అట్లా నే భావినౌకాదళాధిపతిగా వచ్చే అడ్మిరల్ పైజిగారి అధ్వర్యాన భారత నౌకాదళం దినదినాభివృద్ధిగాంచ గలదని ఆశిస్తున్నాను."

కృష్ణా - పెన్నారు ఆంధ్రులకే లాభం

వి. కోదండరామ రెడ్డిగారి అభిప్రాయం

నెల్లూరు, సెప్టెంబరు 19: పార్లమెంటు సభ్యుడు వి. కోదండరామ రెడ్డిగారు నేడు చేసిన ప్రకటనలో యిలా వున్నది:

"కృష్ణా పెన్నారు ప్రాజెక్టును గూర్చి పునర్విమర్శించిన మీదట ఏర్పడ్డ ప్లానుప్రకారం కృష్ణానదీనీరు, ఆంధ్రులంతా తమదని వాదించే మదరాసు నగరంవరకు మాత్రమే రాగలవు. ఇప్పటి ప్లానులో తిరువళ్లూరు, పొన్నేరి తాలూకాలుతప్ప మిగిలిన తమిళ ప్రాంతమంతా తొలగించారు. ఈ రెండు తాలూకాలలో కూడా చాలామంది తెలుగు మాట్లాడేవారే వున్నారు. సిద్ధేశ్వరంవద్ద ఒకటి, సోమేశ్వరంవద్ద ఒకటి- మొత్తం రెండు ఆనకట్టలు కట్టుతారు. 2 లక్షల 50 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని వుత్పత్తి చేసే అవకాశం ఏర్పడుతుంది. మొదటి ప్లాను ప్రకారం 42 లక్షల ఎకరాలు బాగుపడేవి. రెండో ప్లానువల్ల 35 లక్షల ఎకరాలకు మాత్రమే నీరు లభిస్తుంది. అయినా తగ్గిపోయిన విస్తీర్ణంలో తెలుగు ప్రాంతానికి చెందిన ఒక్క ఎకరంకూడా లేదు. ఈ కోత అచ్చంగా తమిళులకే పడ్డకారణాన కృష్ణా - పెన్నారుకు ఏ ఆంధ్రుడు అడ్డు చెప్పటానికి వీలులేదు.

ఈప్రాజెక్టువల్ల కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి, నెల్లూరు, కర్నూలు, కడప, చిత్తూరు, చెంగల్పట్టు జిల్లాలలో 34 లక్షల ఎకరాల భూమి బాగుపడుతుంది. ఇందులో నెల్లూరు జిల్లాలో ముఖ్యంగా 12 లక్షల ఎకరాలకు లాభిస్తుంది. కొమ్మూరు కాలువ వల్ల 20 వేల ఎకరాలకు నీటిసరఫరా జరిగి, తద్వారా కృష్ణా, నెల్లూరు డెల్టాప్రాంతాలకు రెండోపంటవంశే అవకాశంకూడా ఏర్పడుతుంది.

"పులిచింతల ప్రాజెక్టును గూర్చి యిటీవల చాందోళన హెచ్చింది. భారత దేశంలో ఏభాగానికైనా ప్రయోజనకారి కాగల ఏప్రాజెక్టునూ, ఏ ఆంధ్రుడూ-ఏ భారతీయుడూ కూడా అడ్డుతగలరాదు. అటాంటప్పుడు కృష్ణా-పెన్నారుప్రాజెక్టు విరమించి పులిచింతల నే అనుబంధనమని ఆడిగేవారి వాదన సక్రమంగా వున్నట్లు నాకు తోచడంలేదు.

"పులిచింతల ప్రాజెక్టును గూర్చిన ఆందోళనమూలంగా రాబోయే ఆంధ్ర రాష్ట్రంలో తమస్థితి ఎలావుండగలదో అనే భయం రాయలసీమ వాసులకు ఏర్పడింది. ఇట్టిది ఆంధ్రరాష్ట్ర అవతరణకు దోహదకారి కాబోదని నేను భావిస్తున్నాను."

శ్రీ ఉప్పలపాటి అంకయ్యగారికి సన్మానము

కాకినాడ, సెప్టెంబరు 17: సంగీత విద్వాన్ శ్రీ ఉప్పలపాటి అంకయ్యగారికి గత శనివారం సాయంకాలం జగన్నాథపురం వర్తకసంఘ, సైకిలు యూనియన్ల తరపున కార్యదర్శి శ్రీ దేవిశెట్టి చలపతిరావుగారు సువర్ణ సరస్వతీ నవరత్న హారమును బహూకరించారు. సభకు శ్రీ మేడిశెట్టి వెంకటావు గారధ్యక్షత వహించారు.

సన్మానమునకు ఉప్పలపాటి అంకయ్యగారు తమ కృతజ్ఞతను వెల్లడించారు. పాటకచేరీలో సంగీత క్షీరసాగర ఉప్పలపాటి అంకయ్యగారు గాత్రం (తెనాలి), వాయులీనవిద్వాన్ వరిదే సుబ్బారావుగారు, వాయులీనం (శేలంగి), మృదంగ ప్రవీణ తిరుపతి రామానుజచారిగారు, మృదంగము (తెనాలి), డోలు విద్వాన్ - బాల నందికేశ్వర, సి. యం. మునిరామయ్యగారు, కంజర (తిరుపతి), శ్రీ అన్నవరపు గోపాలంగారు, ఘటం (సోమవరప్పాడు), శ్రీ అన్నవరపు మునలయ్యగారు, మోర్సింగు (తెనాలి) పాల్గొన్నారు.

భీమవరంలో కలరాభికనిమరణం

భీమవరం, సెప్టెంబరు 23: ఈ పట్టణంలో యిద్దరికి కలరా వ్యాధి సోకింది. వీరిలో ఒకరు మరణించారు.

యీ పట్టణం మ్యునిసిపాలిటీగా మారినప్పటినుండి దోమలబాధతీవ్రంగా పీడిస్తున్నది. స్థానిక ఆరోగ్య శాఖాధికారులు వీటి నిర్మూలనకు తగుచర్య తీసుకొనకపోతే అనేక యితరబాధలకు గురికావలసి వస్తుందని ప్రజలు తీవ్రాందోళన చెందుతున్నారు. (స్వ. వి.)

తెలుగులో ఉత్తమ రచనలకు బహుమతి

మదరాసు, సెప్టెంబరు 24: తెలుగు భాషా సమితి కార్యదర్శి ఇట్లా వ్రాస్తున్నారు:-

1951-52 కు సంబంధించిన (1) కర్నాటక సంగీత పరిణామము (2) హిందూదేశ శిల్ప, చిత్రలేఖన కళావికాస చరిత్ర (3) చలనచిత్ర నిర్మాణ ప్రదర్శన శాస్త్ర విధానము (4) తెలుగు కవయిత్రుల కవిత్వమునకు సంబంధించిన సవిమర్శక సమీక్ష (5) ఆహారములు - సహజములు, సంయోగికములు (6) వినియుక్త రసాయనిక శాస్త్రములకు సంబంధించి. బహుమతుల పోటీకి గ్రంథములు పంపుటకు గడువును నవంబరు 1 తేదీ వరకు పొడిగించడమైంది. గ్రంథములు అచ్చులో క్రౌన్ 600 పుటలకు మించి వుండవలెను. గడువులోగా గ్రంథములను కార్యదర్శి తెలుగు భాషా సమితి 27 మదరాసు విశ్వవిద్యాలయ భవనములు, మదరాసు 5 కి పంపవలెను.

పాకిస్థానులో ఆయుర్వేద యూనాని అభివృద్ధి

ప్రభుత్వమువారి శ్రద్ధ

అభివృద్ధికి డాక్టర్ జోగేశ్ చంద్రఘోష్‌గారి ఆచరణ యోగ్యమగు ప్రణాళిక

(ఒక విలేఖరినుండి)

ఆయుర్వేద యూనాని వైద్య విధానముల అభివృద్ధికి పాకిస్థాన్ ప్రభుత్వమువారు సత్వర చర్యలను తీసుకొనుచున్నారు. ఈ మహత్తరమైన కృషికి ఆయుర్వేదశాస్త్రియు, డక్కాలోని సాధనఔషధాలయ అధ్యక్షులునగు డాక్టర్ జోగేష్ చంద్రఘోష్, ఎం. ఏ. గారు హృదయపూర్వకముగ తోడ్పడుచున్నారు. రెండు సెంట్రల్ కాలేజీలు, ఒకటి పశ్చిమ పాకిస్తానులోను మరియొకటి తూర్పు పాకిస్థాన్‌లోను ప్రభుత్వమువారు స్థాపింపవలెనని వీరి సూచన. ఈ కాలేజీలకు, ప్రస్తుతము, ఆయుర్వేదము యూనానిలో విద్యార్థులకు తర్ఫీదు నిచ్చుచున్న స్కూళ్లు, సంస్థలు అనుబంధింపబడి, వాటి విద్యా పద్ధతులపై యజమాయిషి జరుపబడుచుండును. ఈ కాలేజీలలో ఉన్నత విద్య బోధింపబడుచు పరిశోధనా సంకర్యములకు ఏర్పాట్లు గావింపబడును.

ఆయుర్వేద యూనాని వైద్య విధానములకు సన్నిహిత సంబంధముకలదు. అవి చరిత్ర ప్రసిద్ధమైనవి. గుణ ప్రాధాన్యత కంటె ఇతర కారణములవల్ల ఆధునికమైన అలోపతిక్ వైద్యవిధానము అభివృద్ధిలోను శాస్త్ర ప్రక్రియలోను యూనాని ఆయుర్వేదములను మరుగుపరిచినవి. ఈ రెండును ఎన్నో సంవత్సరములకు ముందే అలోపతిక్ విధానముకన్న గొప్పపేరు ప్రఖ్యాతులు గడించినవి. ఈ రోజులలో వి

డాక్టర్ జోగేష్ చంద్రఘోష్

ఉద్యమమైనను సఫలము కావలెనన్నచో, అందుకు ప్రభుత్వాదరణ ముఖ్యావశ్యకమని పరిగణించిన యెడల, అట్టి నియమము గడచిన వెనుకటి రోజులకుగూడ వర్తించును. కాబట్టి ఆయుర్వేద యూనాని వైద్య విధానములు వెనుకబడుటకు గత ప్రభుత్వాదరణ లోపించుటయే ముఖ్యకారణమని మనము గ్రహింపవలెను. రెండు శతాబ్దముల అన్యప్రభుత్వ పరిపాలనము వాటి అభివృద్ధిని కుంటుపరచినవి. ప్రజాసామాన్యముయొక్క పట్టుదల, వివేచనాశక్తియు, డాక్టర్ జోగేశ్ చంద్రఘోషువంటి సుప్రసిద్ధుల తీవ్ర కృషి, త్యాగము మాత్రమే ఈ దేశీయ వైద్యముల జ్యోతి ఆరిపోకుండ ఇంకను వెలుగుచుండుటకు కారణభూతమైయున్నవి. ఇక వీటిని ప్రభుత్వమువారు చేపట్టవలెను.

పాకిస్థాన్ ప్రభుత్వమువారు ఒక కమిటీని నియమించియున్నారు. ఈ కమిటీలో మినిస్ట్రీ ఆఫ్ హెల్తు అండ్ వర్క్సు జాయింటు సెక్రటరీ, శ్రీ ఏ. ఆర్. ఖాన్ గారు చేర్మన్ గాను లెఫ్టినెంటు కల్నల్ ఎం. జఫర్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్తు, డక్కాలోని సాధనఔషధాలయ అధ్యక్షులైన డాక్టర్ జోగేష్ చంద్రఘోష్, హాకీమ్ మహమ్మద్ హాసన్ కురేషి, హాఫిజ్ జలీల్ అహ్మద్, మౌలానా సయ్యద్ అహ్మద్ హుసేన్, రిసాలత్ అహ్మద్ ఖ్వాజా, సభ్యులుగాను యున్నారు. మినిస్ట్రీ ఆఫ్ హెల్తు అండ్ వర్క్సు డిప్యూటీ సెక్రటరి శ్రీ ఎస్. ఎస్. హైదర్ గారు మెంబర్ సెక్రటరీగానున్నారు. ఈ కమిటీవారు 1951 అక్టోబరు 10 వ తేదీలోగా తమ నివేదికను సమర్పింపవలెను. సదరు నివేదికలో, ఆయుర్వేద యూనాని వైద్యవిధానములందు విద్యార్థులను తర్ఫీదు చేయుటకు అర్హతగల సంస్థల పాఠ్య ప్రణాళికలను నిర్ణయించుట, ప్రాక్టీషనర్ల రిజిస్ట్రేషన్ విషయమై నియమ నిబంధనలను యేర్పరచుట, వారి ప్రతిపత్తి, సౌకర్యములు విచారించుట మున్నగు విషయములు చేరి యున్నవి.

కరాచీలో పాకిస్థాన్ సెంట్రల్ సెక్రటేరియట్‌యందు 8 9-51 తేదీన జరిగిన ఈ కమిటీ ప్రథమ సమావేశమున ప్రసంగించుచు, డాక్టర్ జోగేష్ చంద్రఘోష్‌గారు రెండు సెంట్రల్ కాలేజీలను స్థాపించు విషయమై తన ప్రణాళికను వివరీకరించిరి. ఈ కాలేజీలలో ఒక్కొక్కదానియందు ఆయుర్వేదము, యూనాని వైద్యవిధానములు రెండున్ను బోధింపబడవలెననియు, ఇది ఆచరణయోగ్యముగను మితవ్యయముగను నుండునని తన అభిప్రాయమనియు వారు వ్రాసిచ్చిరి. పైస్కోర్సుల విషయములో ఆ విధి అతి తక్కువ వ్యయముతో యూనివర్సిటీలలో బోధింపవచ్చునని తెలిపిరి. ఈ సెంట్రల్ కాలేజీల డిగ్రీ హోల్డర్లు ఆయుర్వేద యూనాని వైద్య విధానములలో ప్రాక్టీషనర్లుగా గవర్నమెంటువారిచే రిజిస్టరు చేయబడుదురు. ఆయుర్వేదము, యూనానిలో ప్రస్తుతము పనిచేయుచున్న ప్రాక్టీషనర్ల రిజిస్ట్రేషన్ విషయమై, మాట్లాడు... మెడికల్ కాలేజీల డిగ్రీ హోల్డర్లు, ఆరోగ్యశాఖా మంత్రివర్గమునుండి ఒక ప్రతినిధి వీరందరును గల ఒక స్క్రూటినీ బోర్డు యేర్పడవలెననియు, వీరి శిఫారసుమీద ప్రస్తుతపు ఆయుర్వేద యూనాని ప్రాక్టీషనర్ల రిజిస్ట్రేషన్ జరుగవలెననియు డాక్టర్ ఘోష్ చంద్రఘోష్‌గారు సూచించిరి. ఈ బోర్డువారియెదుట హాజరగు అభ్యర్థులు కనీసము 5 సంవత్సరములైనను ప్రాక్టీసు కలిగియుండవలెను.

డక్కాలో 1951 జనవరిలో జరిగిన అఖిల పాకిస్థాన్ ఆరోగ్య మహాసభయందు, ఆయుర్వేద యూనాని వైద్య విధానములలో విద్యార్థులకుగరపబడు తరగతులలో శారీరకశాస్త్రము, దేహధర్మశాస్త్రము, ఔషధశాస్త్రము, రోగలక్షణ శాస్త్రము మున్నగు మూల విషయములు గూడ బోధింపబడవలెననియు, ఈ విద్యార్థులు భౌతిక శాస్త్రము, రసాయన శాస్త్రము, జీవశాస్త్రములలో ప్రీ మెడికల్ కోర్సు చదువవలెననియు సూచింపబడెను. ఆ విధముగా తర్ఫీదు పొందిన ఆయుర్వేద యూనాని డాక్టర్లు అట్టి విధానములలోని మహత్తర గుణములను బహిర్గతము చేయగలుగుటయే కాక వాటినింకను అభివృద్ధిపరచి ఆధునిక అలోపతిక్ డాక్టర్లతో పోటీ చేయుటకు సమర్థులై యుందురని తలంపబడెను. ఆయుర్వేద యూనాని ప్రాక్టీషనర్ల రిజిస్టర్లు తయారుచేసి అట్టి రిజిస్టర్లను సక్రమముగా నిర్వహించవలెననిగూడ ఈ సమావేశములో ప్రభుత్వమునకు శిఫారసు చేయబడెను.

తన లావాదేవీలపై ముద్గల్ సంజాయిషీ

రాజీనామా పర్యవసానాన్ని గురించి పార్లమెంటులో వివాదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24: బొంబాయి బులియన్ ఎక్స్ఛేంజ్, అమెరికన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్, హింద్ సైకిల్స్ లిమిటెడ్ మొదలైన సంస్థలలో పార్లమెంటు సభ్యుడు హెచ్. జి. ముద్గల్ జరిపిన లావాదేవీలను పురస్కరించుకుని ఆయన్ను పార్లమెంటునుంచి బహిష్కరించాలని ప్రధాని నెహ్రూ నేడు పార్లమెంటులో ప్రతిపాదించారు. ప్రధాని ప్రతిపాదన ముగిసినతరవాత, ముద్గల్ 2 గంటలసేపు ప్రసంగించి, అనంతరం తన పదవికి రాజీనామా ఇచ్చారు.

ఆయన సభ్యత్వానికి రాజీనామా ఇవ్వటంవల్ల పార్లమెంటులోనుంచి ఆయన్ను బహిష్కరించే ప్రస్తావనే లేకుండాపోయినదనీ, నజీరుద్దీన్ అహ్మద్ గారు ఒక పాయింట్ ఆఫ్ ఆర్డరును ప్రతిపాదించారు. దానిమీద గంటసేపు వాదోపవాదాలు జరిగిన పిమ్మట, ప్రధాని బిల్లుపై వ్యవహారం జరగవలసిందేనని ఉపాధ్యక్షుడు అనంతశయనం అయ్యంగారు రూలింగ్ ఇచ్చారు.

(ప్రధాని ప్రతిపాదనలో అమెరికన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్, హింద్ సైకిల్స్ (ఎల్. ఎస్. వి స్లా) లతో ముద్గల్ లావాదేవీలను గురించిన ప్రస్తావన నిన్నటి పత్రికలో ప్రకటించబడ్డది.)

తన ఆరోపణలో ప్రధాని నెహ్రూ బొంబాయి బులియన్ ఎక్స్ఛేంజితో ముద్గల్ లావాదేవీలను వివరిస్తూ, ముద్గల్ తన కింది ఉద్యోగి అయిన లాల్ కి వ్రాసిన లేఖను ఉదహరించారు. వాయిదా కాంట్రాక్టు వ్యాపారానికి సంబంధించిన బిల్లు విషయమై బులియన్ ఎక్స్ఛేంజి తరఫున ప్రభుత్వానికి సమర్పించే నివేదికను తయారుచేయటం, ప్రతినిధి వర్గాన్ని ఏర్పాటుచేయటం, పార్లమెంటు సమావేశ సమయంలో వివిధ సభ్యులతోనూ సమాలోచనలకు అవకాశం కలిగించటం అనే పనులు నెరవేర్చినందుకుగాను, బులియన్ ఎక్స్ఛేంజి సభ్యుల దగ్గర 7 వేల రూపాయలయినా వసూలు చేయవలసినదని ముద్గల్ ఆ లేఖలో వ్రాశారని చెప్పబడినది. ఆ వ్యాపారస్తులు ఇచ్చేదాంట్లో సగభాగం నెరవేరినా, ఎక్స్ఛేంజ్ డైరెక్టర్లకు పాతిక వేలను సంపాదించగలను. కనుక తాను కోరిన సొమ్ము చెల్లించటానికి వెనకాడకూడదని ఆ లేఖలో ముద్గల్ వ్రాసినట్లు పండిత నెహ్రూ చదివారు.

బులియన్ ఎక్స్ఛేంజి ప్రతినిధులకు ఆ బిల్లుకు సంబంధించిన మంత్రులనూ, ఆర్థిక మంత్రి దేశముఖ్ నూ కలుసుకునే అవకాశం ఇప్పించటానికి తాను ప్రయత్నించగలనని కూడా ముద్గల్ వ్రాసినట్లు నెహ్రూ ఉదహరించారు. విచారణ కమిటీ సభ్యులంతా, ఏకగ్రీవంగా, ముద్గల్ నడవడి పార్లమెంటు గౌరవానికి భంగకరమని అన్నారు. కనుక పార్లమెంటు విస్పష్టమయిన చర్య తీసుకోవాలని ప్రధాని పార్లమెంటును కోరుతూ, సంజాయిషీ ఇచ్చుకోవలసినదిగా ముద్గల్ ను కోరారు.

"మనం ఇప్పుడు ఒక సభ్యుని ప్రవర్తనను గురించి పరిశీలిస్తున్నాము. అయితే ఇందులో, ఇటువంటి వ్యవహారాలవల్ల లాభం పొందాలని ప్రయత్నించే ఇతర వ్యక్తులు కూడా ఉన్నారు. ఇటువంటి వాళ్ల చర్యలను అరికట్టే విషయమై కూడా పార్లమెంటు ఏదో ఒక నిర్ణయం చేసుకోవలసి ఉన్నది." అని నెహ్రూ హెచ్చరించారు.

ముద్గల్ 2 గంటలసేపు సంజాయిషీ ఇస్తూ యీ కింది అంశాలను ఉద్ఘాటించారు.

"ఫార్వర్డ్ కాంట్రాక్ట్స్ రెగ్యులేషన్ బిల్లును వ్యతిరేకంగా పార్లమెంటులో ఒక ప్రతికూల వర్గాన్ని ఏర్పాటుచేయటానికి నేను ఒప్పుకున్నట్లు నామీద ఆరోపించబడ్డది. పార్లమెంటు సభ్యుల్లోని ప్రతిఒక్కరూ కూడా, ఈ విషయమై నేను తనతో ఏమయినా ప్రస్తావించటం కానీ, ప్రతిఘటించమని అడగటం కాని చేశానేమో మనసులు తెరిచి చూసుకోవాలని కోరుతున్నాను.

నేను ఎల్. ఎస్. వి[illegible] నోటుమీద వ్యాఖ్య తీసుకున్నాను. దానికి సంబంధించి కుమాస్తా హోదాలో పాటున [illegible] ఆయన సంస్థ ఆయన హింద్ సైకిల్స్ పక్షాన దానికి [illegible] జరిగింది. నోటుమీద నే [illegible] జరిగిందన్న అంశాన్ని విచారణకమిటీ అధ్యక్షుడు లెక్క పెట్టలేదు. ఇట్లాగే అమెరికన్ ఇన్ఫర్మేషన్ సర్వీసువద్ద తీసుకున్న డబ్బు ఒక అభ్యుదయానికోసమని నేను అధ్యక్షునికి చెప్పిందానికి సంబంధించిన [illegible] చూపించాను.

అయినప్పటికీ విచారణకమిటీ నివేదిక బులియన్ ఎక్స్ఛేంజిలోని ప్రముఖ [illegible] [illegible] డైరెక్టర్లు [illegible] లాల్ [illegible] [illegible] 18 [illegible] [illegible] అయినప్పటికీ

భారత ప్రభుత్వ విదేశాంగ విధానం

కెనడాలోని భారత హైకమిషనర్ ప్రకటన

అటావా, సెప్టెంబరు 23: 'ఐక్య రాజ్య సమితికి, స్వతంత్ర దేశాలవారికి అనుకూలమైన విధానాన్ని అంతర్జాతీయ వ్యవహారాల్లో భారత దేశం అవలంబిస్తున్నది' అని భారత దేశ హైకమిషనరు శ్రీ ఆర్. సాక్సేనా గారు నేడు ఒక ప్రకటన చేశారు.

ఈ ప్రకటన వాషింగ్టనులో శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ చేసిన ప్రకటన వంటిదే. కాని దానిలో కెనడా భారత దేశాల సంబంధాల విషయమై ప్రత్యేక ప్రస్తావన కలదు.

"ప్రజాస్వామ్య ఆశయాన్ని లౌకిక రాజ్య ఆశయాన్ని సర్వశక్తులా కొనసాగింప భారతదేశం కృతనిశ్చయమై వున్నది. భారతదేశం ఐక్యరాజ్య సమితి ప్రబల పక్షపాతి. పశ్చిమ రాజ్యాలకున్నూ భారత దేశానికిన్నీ మధ్య యేర్పడిన విభేదాలకు ప్రాధాన్యమిస్తూ వుండటంవల్ల అపోహలు ప్రబలుతున్నవి. భారతదేశం తటస్థదేశం కాదు. అన్ని రకాల సామ్రాజ్య తత్వానికి భారతదేశం ప్రబల శత్రువు. రాజకీయ సామ్రాజ్య తత్వాన్ని గాని, ఆర్థిక సామ్రాజ్య తత్వాన్ని గాని, మరేటి సామ్రాజ్య తత్వాన్ని గాని భారత దేశం సహించదు. నియంతృత్వానికి, కలోనియల్ తత్వానికి, కమ్యూనిస్టు దురాక్రమణకు భారతదేశం వ్యతిరేకం" అని శ్రీ సాక్సేనా గారు తన ప్రకటనలో చెప్పుతున్నారు.

క్రమేపీ ధరలు తగ్గించే ప్రభుత్వవిధానం

శ్రీ మహావీరత్యాగి సమర్థన

అహమ్మదాబాదు, సెప్టెంబరు 23: "క్రమేపి ధరలు తగ్గించడమే ప్రభుత్వమువారి సువిచారితమైన విధానము. అమాంతంగా ధరలు తగ్గిపోవడం కంటె క్రమేపి ధరలు తగ్గడం అనేక విధాల మంచిది. అమాంతంగా ధరలు తగ్గితే విషమ పరిస్థితి యేర్పడుతుంది. దిగుమతి [illegible] ఉదారం చెయ్యడం వల్ల [illegible] కాలంనుండి తగ్గుతున్న ధరలు ఇంకా తగ్గడానికి అవకాశం వున్నది" అని కేంద్రప్రభుత్వ ఆర్థికశాఖ స్టేట్ మంత్రి మహావీర్ త్యాగి గారు నేడు యిచ్చట మిల్లు యజమానుల సంఘంలో ఉపన్యసిస్తూ నేడు చెప్పారు.

గుల్జరీలాల్ అధికార స్వీకరణ

సిమ్లా, సెప్టెంబరు 24. శ్రీగుల్జారీలాల్ నందా గారు నేడు ప్రమాణం చేసి భారత ప్రభుత్వంలో మంత్రిపదవిని స్వీకరించారు. సిమ్లాయందలి రాష్ట్రపతినివాసంలో ప్రమాణ స్వీకరణోత్సవం జరిగింది. అధ్యక్షుడు శ్రీనందా గారిచేత ప్రమాణం చేయించారు.

పాట్నా కార్పొరేషన్ బిల్లు

పాట్నా, సెప్టెంబరు 23: బీహారు ఎసెంబ్లీవారు నేడు పాట్నా కార్పొరేషను బిల్లును ఆమోదించారు. ఈ బిల్లు మూలాన ఇప్పుడు మునిసిపాలిటీగా వున్న పాట్నా నగరము, కార్పొరేషను అవుతుంది.

విచారణ సంఘాధ్యక్షుడు నైలంశాలను గమనించకుండా నివేదికతయారు చేసి, మిగిలిన సభ్యులను వత్తిడిచేసి సంతకాలు చేయించారు. బొంబాయి రాష్ట్రంలో లింగాయతుల ప్రాబల్యంపట్ల ప్రధాని ఖేర్ కు ఏర్పడ్డ భయంకూడా నామీద చర్య తీసుకోవటానికి కారణమే."

సంజాయిషీ అయినతరవాత ముద్గల్ తన స్థానంలో కూర్చొనబోగా ఉపాధ్యక్షుడు ఆయన్ను, సభవారు ఇక చర్చ జరపాలి. కనుక మీరు బయటికి వెళ్లిపోవాలి అని కోరారు. అప్పుడుఆయన రాజీనామా పత్రాన్ని వ్రాసి ఉపాధ్యక్షుడికి పంపి బయటకు వెళ్లిపోయినారు

పాయింట్ ఆఫ్ ఆర్డర్

అప్పుడు నజీరుద్దీన్ అహ్మద్ గారు ఒక పాయింట్ ఆఫ్ ఆర్డరును ప్రతిపాదిస్తూ, ముద్గల్ గారు రాజీనామా ఇచ్చారు. కనుక ఇక ఆయన్ను బహిష్కరించే ప్రస్తావనే లేదన్నారు. హోంమంత్రి రాజగోపాలాచారిగారు జోక్యం కలిగించుకుని, "న్యాయమూ, త్రోలకూ, నియమాలకూ అన్వయం చెప్పేటప్పుడు దానివల్ల న్యాయాతిక్రమణ జరక్కుండా చూడటంముఖ్యం కాబట్టి ఒక నిబంధనను తీసికుని ముద్గల్ ప్రవర్తన న్యాయాన్ని అతిక్రమించే విలువ ఉండకూడదు" అని అన్నారు.

న్యాయమంత్రి అంబేద్కర్ ప్రధాని నెహ్రూ కూడా ఇట్లాగే వాదించి, బిల్లుపై వ్యవహారం కొనసాగవలసిందేనని అన్నారు. సర్దార్ భూపేంద్రసింగుమాన్, పండిత లక్ష్మీకాంత మైత్రాగార్లు ఇది చాల ముఖ్య రాజ్యాంగ సమస్యఅనీ, సభ్యులు జాగ్రత్తగా గమనించాలనీ, ముద్గల్ రాజీనామావల్ల పార్లమెంటు వ్యవహారానికి అవకాశం తప్పిపోయినదనీ అన్నారు. అప్పుడు ఉపాధ్యక్షుడు వ్యవహారం సాగవలసిందేనని రూలింగ్ ఇచ్చారు.

చర్చలు విచారణ కమిటీ అధ్యక్షుడు కృష్ణమాచారిగారు, కమిటీ సభ్యులు రాలు దుష్టాలోయినారు మాట్లాడుతూ తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకునే అవకాశాన్ని ముద్గల్ గారికి కమిటీ ఇచ్చిన దనీ, కమిటీ అధ్యక్షుడు ఇతర సభ్యులను వత్తిడి చేసినమాట నిజం కాదని అన్నారు.

సమావేశం రేపటికి వాయిదా పడ్డది.

బ్రిటన్ లోవలె అభివృద్ధి సంఘాలు ఉండాలి

ప్లానింగ్ కమిషన్ సూచనకు సెలెక్టు కమిటీ ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24: బ్రిటనులోవలె ఇండియాలో కూడా షెడ్యూలులో చేర్చిన పరిశ్రమలకు అభివృద్ధి సంఘాలను నెలకొల్పవలెనని ప్లానింగ్ కమిషన్ చేసిన ప్రతిపాదనను పరిశ్రమల కంట్రోలు బిల్లుపై పార్లమెంటు నియమించిన సెలక్టు కమిటీ ఆమోదించినది.

అయితే చట్ట ప్రకారం ఏర్పడిన కేంద్ర పరిశ్రమలబోర్డును ఏర్పాటుచేసే అవసరంమాత్రం లేదని కమిటీ అభిప్రాయపడ్డది.

కమిటీ నివేదికను పరిశ్రమల ఉపమంత్రి కర్మార్కర్ నేడు పార్లమెంటుకు నివేదించారు.

క్రీడా రంగం

నేషనల్ ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్పు

బొంబాయి, సెప్టెంబరు 24: నేషనల్ ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్పునందు నేడు మద్రాసు జట్టు, మధ్యప్రదేశ్ జట్టును 2-1 గోలులలో ఓడించింది. ఇప్పుడు మద్రాసు జట్టునకు బెంగాల్ జట్టునకు క్వార్టరు ఫైనలులో ఆట జరుగుతుంది. మద్రాసు జట్టులో కిట్టు, తంగరాజ్, మహాదేవన్ మంచి నైపుణ్యం ప్రదర్శించారు.

ఇంటర్ యూనివర్సిటీ ఫుట్ బాల్

మద్రాసు, సెప్టెంబరు 24: ఇంటర్ యూనివర్సిటీ ఫుట్ బాల్ టూర్నమెంటునందు నేడు నాగపూర్ జట్టు ఆంధ్ర యూనివర్సిటీజట్టును 3-2 గోలులతో ఓడించి ఫైనలుకు వచ్చింది. ఆంధ్ర యూనివర్సిటీ జట్టులో ఆడిన శేషగిరిరావు మొదటి సగంలో రెండు గోలులుచేశాడు. కాని తర్వాత దెబ్బతినుటవల్ల ఆడలేక పోయాడు. ఆంధ్ర జట్టు గోలీ కృష్ణారావు కూడ రెండవ సగం ఆటలో దెబ్బతిని ఆడలేక పోయాడు.

మద్రాసు టెన్నిస్ లీగు

మద్రాసు, సెప్టెంబరు 25: మద్రాసు టెన్నిస్ లీగ్ నందు జింఖానాక్లబ్బు మద్రాసు యునైటెడ్ క్లబ్బును నాలుగు ఆటలలోను ఓడించింది.

రేడియో

సెప్టెంబరు 27 గురువారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వలె 7-30 మద్రాసు వలె 8 ఆంగ్లమున వా॥.

మ॥ 1 మద్రాసు (బి) వలె 1.30 మద్రాసు (ఎ) వలె 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 4 చిత్రవాణి (రి) స్వర్గసీమ, త్యాగయ్య, పోతన, రతిరేఖ, మాయలోకం, రత్నమాల, పల్నాటి, నవల్ - నవల్.

సా॥ 5-30 దేవర కొండ సీతాలక్ష్మి 5-50 వదములు ఆవసీల విలయ విద్యాంసులు 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-20 గీతమంజరి (రి) కె. ఎల్ సైగల్ 6-30 గ్రామస్థుల కార్యక్రమం వ్యవసాయగోష్టి జాతీయ గీతం విశేషాలు ప్రకటనలు ధరలు వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం గీతావళి ఇవటూరి చెల్లాయి గిడుగుభారతి 7-30 సంగీత శిక్షణ 7-45 పోకలదమ్మిక్క నాటిక రచన వింజమూరి శివరామారావు 8 (బి) వలె 8.15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 8-30 దేవరకొండ సీతాలక్ష్మి 9 ఆంగ్లమున వా॥ 9-15 చిత్రవాణి (రి) పోతన, అప్నాదేశ్, ద్రోహి అపూర్వ సహోదరులు కీలుగుర్రం 9-30 ముగింపు.

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతము 7-30 సి. వి. నిత్యానందం 8 ఆంగ్లమున వా॥

మ॥ 12.30 ఎ. మాణిక్య ఒడయార్ 1 మహిళామండలి 1-30 గీతమంజరి (రి) 1-40 హిందీలో వా॥ 1-50 ఫిలిం సంగీతం (రి) కుబేరకుచేల. చిరయుగీతం మహార్ 2-10 (బి) వలె 4 (బి) వలె 4-30 పాశ్చాత్య సంగీతం (రి)

సా॥ 5-30 ఎస్. కె. దొరైస్వామి పిళ్లై నాదస్వరం 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-20 ఎ. లక్ష్మి 7 ముఖవీణ విలయ విద్వాంసుడు 7-35 తమిళమున ప్రసంగం 7 45 (బి) వలె 8-15 పల్లవం సంజీవరావు వేణువు తిరుచినుండి 9 ఆంగ్లమున వా॥ 9-15 ఆంగ్లమున వృత్తకసమీక్ష 9-30 (బి) వలె 10 పాశ్చాత్య సంగీతం (రి) 10-30 ముగింపు

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 ఎస్. సి. వసంత కోకిలం (రి) 7 30 (ఎ) వలె

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12.30 (ఎ) వలె 1 శాస్త్రీయ సంగీతం (రి) 1-30 ఆంగ్లమున వా॥ 1. 40 తెలుగున వా॥ 2 [illegible] విలయ విద్వాంసులు 2-15 ఆర్. జయలక్ష్మి వీణ 4 పి. ఎస్. కోకిలం.

సా॥ 5-30 (ఎ) వలె 6-20 శాయం సంగీతం (రి) 6.30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎస్. కృష్ణమూర్తి ప్రసంగం 7-45 గీతమంజరి (బి) 8 ఆంధ్రదేశపు జానపదగేయాలు 8-15 (ఎ) వలె 9 30 మనక్కాల్ వరదరాజన్ 10 సినిమా సంగీతం (రి) 10-30 ముగింపు.

హైదరాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 తెలుగు హిందీలలో నేటి కార్యక్రమ సమీక్ష 7-20 డి. రత్నమాల 8 ఆంగ్లమున వా॥ 8-15 షాలిని నార్వేర్ 8-45 ఆరిస్ రాల్ప్ మటర్.

మ॥ 12-30 షాలిని నార్వేర్ 1 స్త్రీ సంసార్ 1-30 ఆంగ్లమున వా॥ 1-40 టి. మార్కు కుమారి (రి) 1-50 తెలుగున వా॥.

సా॥ 5-30 బాలవినోదం 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు 6-20 శాస్త్రీయ సంగీతం (రి) 6.45 గ్రామసీమ 7 తెలుగున వా॥ 7.15 గ్రామసీమ 8.15 సంసార్ [illegible] 8.30 ఆకాశవాణి [illegible] 8-40 ఆంగ్లమున కార్యక్రమం 9 ఆంగ్లమున వా॥ 9 15 హిందీలో వా॥ 9-30 శ్రోతలకోరిన రికార్డులు 10.15 ముగింపు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, Madras.